# వేటకుక్కలు - మన కవుల వర్ణన

అల్లసాని వారు తమ మనుచరిత్రలో, స్వారోచి మృగయా విహార సమయములో పదునెనిమిది వేటకుక్కల పేర్లు చెప్పారు. వేటలో పరికరాలు ఎంత ముఖ్యమైనవో వేటకుక్కలు కూడా అంతే ముఖ్యమైనవి అని అల్లసాని వారు ఈ చంపక పద్యం ద్వారా సెలవిచ్చారు. వాటి స్వరూపాన్ని, స్వభావాన్ని బట్టి వేటకుక్కలకు ఈ పేర్లు పెట్టబడతాయి అట.

పులియడు బూచిగా డనురపోతుల రాజను మంతిగాడు చెం
గలువ సివంగి భైరవుడు కత్తెర సంపగి వెండిగుండు మ
ల్లెలగుది వాయువేగి చిటిలింగడు సాళ్వుడు వత్సనాభి యే
కలముల మెత్తి గబ్బియనగా గలవాని గ్రహించి ఉద్ధతిన్

అలాగే వేటకుక్కలు చేసే వేటను పిల్లలమర్రి పినవీరన ఈ క్రింది విధంగా సీసమాలికలో వర్ణించారు

గళనాళముల ద్రుంచె కారుపోతుల కొన్ని
  తోలాడె కొన్ని శార్దూలములను
ఎలుగుల కొన్ని మేనుల నఖంబుల వ్రచ్చె
  చమరీ మృగంబులం చంపె కొన్ని
కొరప్రాణముల చేసి కూల్చె దుప్పుల కొన్ని
  చెండె మన్నుల కొన్ని గుండెలవియ
కరచె పందుల కొన్ని కంఠరాంతరములు
  కొండ గొరియల మన్ని కొనియె కొన్ని



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అదే వేటకుక్కలు చేసే వేటను అల్లసాని వారు మనుచరిత్రలో ఇలా తేటగీతిలో వర్ణించారు

చటుల గతి కొన్ని కణుజుల సంహరించె
  వెంటబడి కొన్ని శశముల పిత్తు మాంచె
కొన్ని జింజల ప్రేవుల గ్రుచ్చివెచె
  కుక్కలాటవికంబులు ఉక్కు మిగిలి

అదండీ మన కవుల అద్భుత వర్ణనకు నోచుకున్న వేటకుక్కల సమాచారం.

Keywords: vETa kukkalu, vETa, vETakukka, vETa kukka, allasAni manu charitra, allasAni peddana manu charitra, varNana, pillamarri pina vIrana, pillalamarri pinavIrabhadruDu



PDF created with pdfFactory trial version www.pdffactory.com